WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తిత్వాలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231867, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం



వరంగల్
గురువారం 26 సెప్టెంబర్ 2024
పేజీలు :8
హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం

## మన పోలీస్ భేష్

**ఉత్తమ సేవకు గాను పలువురికి అవార్డులు**
**స్టేట్ బెస్ట్ ఎంక్వైరీ ఆఫీసర్‌గా శాయంపేట హెచ్‌సీ వెంకట్రామ్‌నాయక్**
**ఆత్మకూరు సీఐ, చిల్పూరు, మానుకోట రూరల్ ఎస్సైలకు సైతం..**



**సుబేదారి/మహబూబాబాద్**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలీసు శాఖ అందించిన ఉత్తమ సేవలకు రాష్ట్రస్థాయి అవార్డులు దక్కాయి. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో డీజీపీ జితేందర్, అడిషనల్ డీజీపీ మహేశ్‌భగవత్ వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇందులో రాష్ట్రస్థాయి ఉత్తమ విచారణ అధికారిగా శాయంపేట స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామ్‌నాయక్ ఎంపికయ్యారు. బాధితుల నుంచి మర్యాదపూర్వకంగా ఫిర్యాదులు తీసుకోవడం, సమస్యలను పరిష్కరించడం, థర్డ్ పార్టీకి సమాచారం అందించడంలో అతడి సేవలను గుర్తించి ప్రశంసాపత్రం అందజేశారు. 6 నెలల క్రితం వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా చేతుల మీదుగా బెస్ట్ స్టేషన్ ఇన్‌చార్జి అవార్డునూ వెంకట్రామ్‌నాయక్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. అలాగే ఆత్మకూరు సీఐ సంతోష్, చిల్పూరు, మానుకోట రూరల్ ఎస్సైలు రాజేందర్, దీపిక బెస్ట్ అవార్డులు అందుకున్నారు.




## చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం

- నిత్యం ప్రజల్లో ఉండే దాస్యం ఓడిపోవడం ఆశ్చర్యం కలిగించింది
- ఓరుగల్లుకు పెద్ద హాస్పిటల్, ఐటీ కంపెనీలు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు తెచ్చుకున్నాం
- తప్పుడు ప్రచారం వల్ల యువతకు దూరమయ్యాం
- గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది
- మేం పూర్తిచేసిన పనులకు కాంగ్రెస్ ఎమ్మెల్యేల పూలాభిషేకాలు
- సర్కారు వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్లాలి
- స్టేషన్ ఘన్‌పూర్ ఉప ఎన్నికలో బరాబర్ గెలిచేది మనమే
- పశ్చిమ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హనుమకొండ**

బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాసర్ నిబద్ధత గల నాయకుడని, తెల్లారి లేస్తే ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ ఓడిపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని కానీ భవిష్యత్తులో ఆయన మంత్రి కావడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ ఓడిపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని అయినా సరే ఈ ఓటమి కూడా మనకు మంచిదేనని గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుందన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక పోయామని అన్నారు. ఇప్పుడు మనం సంధికాలంలో ఉన్నామని, 14ఏళ్లు ఉద్యమ పార్టీకి ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా కొట్లాడి, పోట్లాడి, ఢిల్లీ పెద్దలను ఒప్పించి, మెప్పించి తెలంగాణ సాధించుకున్నామని గుర్తుచేశారు. ప్రతిపక్ష పాత్ర పోషించడం మనకు కొత్త అన్నారు. రాష్ట్రంలో చాలామంది మన వైపే చూస్తున్నారని ఈ సమయంలో పార్టీని బలోపేతం -మిగతా2లో

## కొనుగోళ్లకు సన్నద్ధం!

-మొదటి పేజి తరువాయి

ఆధ్వర్యంలో 2 కేంద్రాలను తెరవనున్నారు. గత ఏడాది వానాకాలం సీజన్‌లో 177 కేంద్రాలను ఏర్పాటు చేయగా ఈ ఏడాది 180 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో 2.10 లక్ష ఎకరాల్లో వరి సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కానీ ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం కొంత మేర తగ్గింది. సాగు సమయంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో సాగుకు రైతులు పెద్దగా ముందుకు రాలేదు. దీంతో ఈ సీజన్‌లో కేవలం 1.50 లక్షల ఎకరాలకే వరి సాగు పరిమితమైనట్లు అధికారులు చెబుతున్నారు. కాగా.. ఈ సీజన్‌లో మొత్తంగా 4.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో 3.29 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డురకం, 1.45 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం వస్తుందని భావిస్తున్నారు. కాగా.. ఇందులో 2.05 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నారు. సన్నరకం ధాన్యాన్ని బియ్యం చేసి అమ్ముకునేందుకు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉంది. దీంతో కొనుగోలు కేంద్రాలకు సన్నరకం ధాన్యం వచ్చే అవకాశం తక్కువేనని అధికారులు భావిస్తున్నారు. కాగా.. ఈ సీజన్ నుంచి సన్నరకం ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రైతులు సన్నరకం ధాన్యాన్ని కేంద్రాల్లో అమ్ముకుంటారా.. మరాడించి బియ్యంగా మార్చి అమ్ముకుంటారా అన్నది చూడాలి.

### 51.27 లక్షల గన్నీ సంచులు అవసరం

ధాన్యం కొనుగోలు కోసం 51.27 లక్షల గన్నీ సంచులు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. ఇందులో పాత గన్నీలు 23.58 లక్షలు కాగా కొత్తగా 27.68 లక్షల గన్నీలు అవసరం అవుతాయని భావిస్తున్నారు. కాగా.. ప్రస్తుతం 9.32 లక్షల గన్నీలు మార్కెటింగ్ శాఖ వద్ద అందుబాటులో ఉండగా మిల్లర్ల వద్ద ఉన్న మరో 41.94 లక్షల గన్నీలను తెప్పించనున్నా రు. దీనితో పాటు ధాన్యం కొనుగోలుకు 5400 టార్పాలిన్లు, 360 మాయిశ్చర్ మిషన్లు, 360 ఎలక్ట్రానిక్ కాంటాలు, 360 ప్యాడీ క్లీనర్లు అవసరం అవుతాయని అంచనా వేశారు.

### దసరా తర్వాత కేంద్రాల ప్రారంభం

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను దసరా తర్వాత ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నా రు. జిల్లాలో పలుచోట్ల ఎడగారు పంట కోతలు జరుగుతున్నాయి. ఈ ధాన్యాన్ని మార్కెట్లలో, మిల్లర్ల వద్ద రైతులు అమ్ముకుంటున్నారు. జిల్లా మొత్తంగా ఎడగారు ధాన్యం సుమారు 15 వేల మెట్రిక్ టన్ను లు దిగుబడి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కోతలు మరో పది రోజుల్లో పూర్తి కాగా.. ఆ తర్వాత వానాకాలం కోతలు ప్రారంభం కానున్నాయి. దసరా తర్వాత కోతలు ఊపందుకోనున్నాయి. దీంతో దసరా పండగ తర్వాత కేంద్రాలను తెరవాలని అధికారులు ఆలోచనలో ఉన్నారు.

### సజావుగా ధాన్యం కొనుగోళ్లు

– రోహిత్‌సింగ్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) కలెక్టర్, జనగామ

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాలతో జిల్లాలో వానాకాలం వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రణాళికను సిద్ధం చేశాం. ఈ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాలోని 12 మండలాల పరిధిలో 180 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించాం. కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇచ్చి దసరా తర్వాత కేంద్రాలను తెరవాలని భావిస్తున్నాం.

## వేములవాడ జాతర స్థలంలో అక్రమాణల తొలగింపు

**రాజన్న సిరిసిల్ల :** వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ లో తీవ్రంగా ట్రాఫిక్ సమస్య ఉందని, ధర్మశాలలు, రహదారులను ఆక్రమించి, అక్రమ ఆక్రమణలను తొలగించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వీరికి ఆలయ వసతి గదుల్లో షాపులు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని ఈవో తెలిపారు. ఈ సందర్భంగా ఈవో వినోద్ రెడ్డి మాట్లాడుతూ, జాతర గ్రౌండ్ లో ధర్మశాలల ప్రహరి గోడను ఆనుకొని మురికి కాలువలపై డబ్బాలు, తోపుడు బండ్లు, చిరు వ్యాపారాలు వెలిశాయని, ప్రధానంగా స్వామివారి ధర్మశాలలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాగే, విచారణ కార్యాలయానికి వచ్చే వారికి సైతం ఇబ్బందులు పడుతున్నారని ఈఓ అన్నారు. మురికి కాలువలు కూడా శుభ్రం చేయడానికి వీలు లేకుండా ఆక్రమణలు ఉండడంతో వర్షాలకు, ప్రతిరోజు డ్రైనేజీ రహదారిపైకి వస్తుందన్నారు. రహదారులను ఆక్రమించిన వారికి ఈ విషయం చెప్పడంతో వారు స్వచ్ఛందంగా తొలగిస్తున్నారని, వారు వ్యాపారాలు నిర్వహించుకోవడానికి ఆలయానికి సంబంధించిన దుకాణాలను ఇవ్వనున్నట్లు తెలిపారు.

## కామారెడ్డిలో పరిస్థితి అదుపులో వుంది

**కామారెడ్డి :** కామారెడ్డి లో పరిస్థితి అదుపులో ఉంద న్నారు జిల్లా ఎస్పీ సింధూ శర్మ చెప్పారు. పీఈటీ నాగరాజు పై బీఎన్ఎస్ ఫోక్సో చట్టాల కింద కేసు నమోదు చేసి అతన్ని రిమాండ్ కు తరలించామని వెల్లడించా రు. బాలిక ఒంటి పై ఎలాం టి గాయాలు లేవని, వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. స్కూల్ వద్ద జరిగిన గొడవలో నలు గురు పోలీసులు గాయ పడ్డారన్న ఎస్పీ అల్లర్ల ను ప్రేరేపించిన వ్యక్తు లను గుర్తిస్తున్నామని అన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన ఇద్ద రు వ్యక్తులపై కేసులు నమోదు చేశాం. పుకార్లు వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. బందో బస్తు ను పర్యవే క్షిస్తున్న ఎస్పీ సింధు శర్మ మీడియా తో మాట్లాడారు.

## యాదాద్రిలో మాజీ మంత్రి మల్లారెడ్డి

**యాదాద్రి :** మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బుధవారం నాడు యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారి దర్శనం అనంతరం మీడియా తో మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి అంతా జరిగింది గత బీఆర్ఎస్ బ ప్రభుత్వంలోనే. అది కెసిఆర్ హాయాంలోనే అని అన్నారు. దేశంలో ఈ యాదాద్రి ఆలయానికి ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ గారిదే అని అన్నారు. హైడ్రా విషయం పై మాట్లాడుతూ అక్రమిత భవనాలకు నెలా రెండు నెలల సమయం కేటాయించి ఆ సమయంలో వీలైనంత వరకు ఖాళీ చేయించి ఆ తర్వాత ఆ ఇండ్లను కంపెనీలను కూల్చి వేస్తే బాగుంటుంది. గబగబా వచ్చి ఇండ్లను కూల్చివేయడంతో నిరుపేదలు బజారురన పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలని కోరారు.

## యువతి హత్యకేసులో ముగ్గురు అరెస్టు

**నల్గొండ :** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం పుట్టల గడ్డ తండాలో ఈ నెల 14 వ తేదీన యువతిని అత్యాచారం,హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసారు. నిందితులనుంచి రెండు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్ లు .. స్వాధీనం. చేసుకొని రిమాండ్ కు తరలించారు. డి.ఎస్.పి ఆఫీసులో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**హైదరాబాద్ :** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్, మాజీ పార్లమెంట్ సభ్యులు బి బి పాటిల్, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ప్రేమ్ సింగ్ రాథోడ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శు లు బి జయశ్రీ, గొట్టాల ఉమారాణి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి వెంకట్ రెడ్డి తదితర నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు ళ్ళ అర్పించారు.

## చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం

-మొదటి పేజి తరువాయి

చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులకు, శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణలోనే అతి పెద్ద హాస్పిటల్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్, వరంగల్‌కు ఐటీ కంపెనీలను మనమే తెచ్చాం, అభివృద్ధి చేశామని చెప్పుకోలేకపోయామని పేర్కొన్నారు.

మనం పూర్తి చేసిన కాల్వ విషయంలో సిగ్గులేకుండా ఇప్పటి ఎమ్మెల్యే పూలాభిషేకాలు చేయించుకుంటున్నాడని అన్నారు. దేశంలోనే అత్యధిక ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ అవతల వారి మాటలు నమ్మి యువత మనకు దూరమైతే, తప్పుడు ప్రచారాల కారణంగా మనకు దగ్గరగా ఉన్న వర్గాలు సైతం దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.. స్టేషన్‌ఘన్‌పూర్‌లో బరాబర్ ఉప ఎన్నిక వస్తదని, తప్పకుండా మనమే గెలుస్తాం అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తాటికొండ రాజయ్యను ఇప్పటికే కేసీఆర్ ప్రకటించారన్నారు.

### పేదలకు అండగా నిలుద్దాం..

హైడ్రా అనే హైడ్రామా వరంగల్‌లో కూడా మొదలైతదని, పేదలైనా, పెద్దలైనా అందరికీ ఒకే విధంగా న్యాయం జరగాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరంగల్‌లో నాయకులు, భూ కబ్జాలు చేసేవాళ్లు ఉన్నందున భూ కుంభకోణాలు జరుగుతాయని.. ఎకడైనా సరే మనం పేదవాళ్లకు అండగా నిలుద్దామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను కూడా అమలు అయ్యే వరకు వాళ్లను ఎండగడుదామని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు వాసుదేవారెడ్డి, మర్రి యాదవరెడ్డి పాల్గొన్నారు.

### హామీలు నెరవేర్చే దాకా పోరాటం..

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఈ ప్రభుత్వంపై హామీలు నెరవేర్చ వరకు పోరాటం చేస్తామన్నారు. గతంలో ప్రతినెల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించే వాళ్లమని ఈసారి విస్తృత స్థాయి సమావేవం తెలంగాణలో భవన్ నిర్వహించామన్నారు. బీఆర్ఎస్ కుటుంబానికి యువనేత కేటీఆర్ స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. ఓరుగల్లు అభివృద్ధిలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాత్ర ప్రముఖమైందన్నారు.

పార్టీ కార్యక్రమాలను ఇకపై ముమ్మరం చేస్తామని తెలిపారు. ఇప్పటికే పార్టీ కార్యాలయం వేదికగా అనేక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పార్టీని, కమిటీలను పునర్నిర్మిస్తామన్నారు. పార్టీకి కష్టకాలంలో అండగా ఉండే వారికి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు భయపడమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని కాంగ్రెస్ తొమ్మిది నెలల్లో జరిగిన అభివృద్ధిగా చూపిస్తున్నదని విమర్శించారు. రానున్న రోజుల్లో పార్టీని, సోషల్ మీడియాను బలోపేతం చేస్తూ ప్రజల్లో అనునిత్యం ఉంటూ ప్రజల తరఫున పోరాడుతామని వినయ్‌భాస్కర్ అన్నారు.

### వినయన్న మంత్రి కావడం ఖాయం

'పేరులో వినయం.. వినయంతో భాసరుడు అంటే సూర్యుడు.. కేసీఆర్ తమ్ముడు.. మంచి మాస్‌లీడర్.. మా అన్న వినయ్‌భాసర్' అంటూ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భాసరుడు అని ఎందుకన్నానంటే.. అన్న సూర్యుడి లాంటివాడని, సూర్యుడు కూడా అప్పుడప్పుడు నల్లటి మబ్బుల మధ్యలో కొద్ది రోజులు కనిపించకుండా పోతాడు ఇప్పుడు వరంగల్ పశ్చిమలో సైతం అదే జరుగుతోంది. రానున్న రోజుల్లో ఉజ్వల భవిష్యత్తు ఉన్న వినయన్న మంత్రి కావడం ఖాయం. ఓరుగల్లు కేంద్రంగా ఉద్యమాన్ని నడిపిన ముఖ్య నాయకుడు దాస్యం వినయ్‌భాస్కర్' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టాలి..

-ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోని సీజ్ చేయాలి...

-ప్రవేట్ ఆస్పత్రులకు తొత్తులుగా మారిన వైద్యశాఖ అధికారులు..




**నర్సంపేట/ప్రజాజ్యోతి :**

నర్సంపేట పట్టణంలో కొన్ని ప్రవేట్ హాస్పటల్లో చేస్తున్న దోపిడిని అరికట్టాలని,వైద్యశాఖ అధికారుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా ప్రవేట్ ఆసుపత్రుల దందా.సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు.సీపీఎం పట్టణ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం లో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ.ప్రైవేట్ హాస్పటల్స్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కనీస నిబంధనలను పాటించకుండం,ధనార్జిని ధ్యేయంగా పనిచేస్తున్నాయని. వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చిన పేషెంట్ల ని నిలువు దోపిడీ చేస్తున్నారని. ఇష్టానుసారంగా టెస్ట్ పరీక్షలు, స్కానింగ్, అడ్మిట్ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి పాటించడం లేదని, కొన్ని హాస్పిటల్స్ లో నోటీసు బోర్డులో డిస్ప్లే చేసినప్పటికీ ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు కొన్ని ప్రవేట్ హాస్పిటల్స్ పిఆర్వోలను పెట్టుకుని ఆర్ఎంపీల దగ్గరికి వెళ్లి మా హస్పటల్స్ కు మీ దగ్గరికి వచ్చే పేషంట్లను పంపిస్తే మీకు కమిషన్ అందిస్తామని చెప్పి ఆర్ఎంపీల ద్వారా వచ్చిన పేషెంట్ల దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ మేనేజర్ల పేర్లతో నిర్వహణ చేస్తున్నారని వాటికి ఎలాంటి గుర్తింపు లేదని హస్పటల్ నిర్వహణకు ఉండవలసిన బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ పార్కింగ్ స్థలాలు లేవని వాహనాలను రోడ్లమీదనే పార్కింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు, అవసరం లేకున్నా టెస్టుల పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని హాస్పటల్లోనే మెడికల్ షాపు నిర్వహించడం వల్ల డాక్టర్లు రాసిన కంపెనీ మెడిసిన్స్ మా హాస్పిటల్ లోనే తీసుకోవాలని ఒత్తిడి తేస్తు హాస్పటల్ కి ఆపదలో వచ్చే పేషెంట్ల దగ్గర నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఇవన్నీ జరుగుతున్న జిల్లా వైద్యశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వివరిస్తూ ప్రైవేటు హాస్పిటల్కు తొత్తులుగా వివరిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు హాస్పటల్ లపై చర్యలు తీసుకోకుండా వారికి సహకరిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు హాస్పటలపై చర్యలు తీసుకోవాలని లేకపోతే నిబంధనలు పాటించని హాస్పటల్లో ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, నాయకులు కలకోట అనిల్, జగన్నాధం కార్తీక్, తోటకూరి రాజేష్, నరేష్, కొండి మల్లయ్య, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

– చివరి శ్వాస వరకు దేశసేవకై ఉన్న వ్యక్తి దీన్ దయాల్

– బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

దేశ సేవనే జీవిత పరమావధిగా,భారతీయత, ధర్మం, ధర్మరాజ్యం కొరకు తన చివరి క్షణం వరకు దేశం కోసమే పాటుపడిన వ్యక్తి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు. బుధవారం దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం దీన దయాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పలువురుతో సభ్యత్వాలు చేయించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ బిజెపి అని, ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వం తీసుకొని బీజేపీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్ర్యమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నె రవీందర్, నాయకులు బక్కీ రంజిత్, ఆరె కార్తీక్, బూత్ అధ్యక్షులు దారబోయిన అనిల్, వేణుగోపాల చారి మరియు కంది రాజేష్, పూర్ణ చందర్, గాజె కార్తీక్, కత్తి చందర్, సోని, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# జి.ఓ నం. 25 ను విరమించుకోవాలి

–డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నెలుట్ల భాస్కర్



**కొత్తగూడ సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి ) :**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 25 ను తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలను రేషన్ రేషనాలైజేషన్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలను మూసి వేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా చర్యలు ఉన్నాయి దీనిని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది ఈరోజు జడ్.పి.హెచ్.ఎస్ పోగులపల్లి పాఠశాల లో కాంప్లెక్స్ లో జరిగిన మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్స్ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ప్రతి ప్రాథమిక పాఠశాలలో ,ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని డిటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది . నాణ్యమైన విద్యను బడుగు బలహీన వర్గాల పిల్లలకు అందించాలని డిటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది .ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ . ప్రధానోపాధ్యాయులు సిహెచ్. విష్ణువర్ధన్ రావు యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి రమేష్, డి అంజయ్య, డిటిఎఫ్ గూడూరు అధ్యక్షులు గుంటి శ్రీనివాస్, జె .జుమ్మేలాల్, రాజకుమార్ ఎం రాంబాబు, రాజేందర్, కే నిర్మల నరసింహారావు,బేబీ, వసంత తదితరులు పాల్గొన్నారు

# నిధులు రాలేదు..నిర్మాణం పూర్తి కాలేదు..





- గ్రామ పంచాయతీ భవనం లేక అవస్థలు
- ఒకే భవనంలో ఇరుకుగా రెండు కార్యాలయాలు
- నూతన భవన పనులు పూర్తి చేయాలని గ్రామస్థుల డిమాండ్

**ఇనుగుర్తి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కొత్త భవనం జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల క్రింద 28 లక్షలతో భవనం మంజూరై నిధులు విడుదల కాకపోవడంతో కేవలం ఫిల్లర్లే దర్శనం ఇస్తున్నాయి.ఇదే మండలంలోపక్కగ్రామపంచాయతీకిమంజూరైనభవనంనిర్మాణంపూర్తయి శంకుస్థాపనలుకూడా జరిగాయి.కాని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ భవనంపనులుఎక్కడికక్కడేలిచిపోయాయి.నిధులుమంజూరుకాకపోవడం తోకాంట్రాక్టర్చేతులుఎత్తెసినట్లుసమాచారం.గ్రామపంచాయతీకార్యాలయ ా భవనం లేకపోవడంతో అదే గ్రామానికి మారుమూల ప్రాంతానికి చెందిన మంగల్ తండలో శీథిల వ్యవస్థలో ఉన్న ఒకే భవనంలో ఇరుకుగా రెండు కార్యాలయాలను నడిపిస్తున్నారు.గ్రామ పంచాయితీ భవనం పనులు పూర్తి చేయాలి.

– చిర్రగోని కిరణ్ గౌడ్.మాజీ వార్డ్ మెంబర్



జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల క్రింద 28 లక్షలతో మంజూరైన గ్రామ పంచాయతీ భవన పనుల పూర్తి చేసి శంకుస్థాపన చేయాలి.గ్రామ పంచాయతీ భవనం అందుబాటులో లేకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కుంటున్నాము.ఇప్పటికైన అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలి

# బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి విశ్వకర్మ పట్టణ సంఘం

**నర్సంపేట/ప్రజాజ్యోతి :**

నర్సంపేట పట్టణంలోని మదన్నపేట రోడ్ నందు ఇటీవల అనారోగ్యం మరణించిన విశ్వకర్మ సంగియుడు సుతారి నరేష్ కుటుంబాన్ని నర్సంపేట విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ పట్టణ సంఘం అధ్యక్షుడు కాశికోజ్యుల బ్రహ్మచారీ కార్యదర్శి గోవర్ధన్ మియపురం ఆధ్వర్యం లో ఆర్థిక సహాయాన్ని అందివ్వగా, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) వరంగల్ జిల్లా కార్యదర్శి గోవర్ధన్ మియాపురం ఆధ్వర్యంలో 75 కేజీల బియ్యం సేకరించడం జరిగింది దాతలు వరంగల్ పట్టణానికి చెందిన వద్ది హరీష్ 25kg లు అలాగే హనుమకొండ పట్టణానికి చెందిన కార్మిక నాయకులు శ్రమశక్తి అవార్డు గ్రహీత కుసుమ శ్యాంసుందర్ 50 కేజీల బియ్యాన్ని అందివ్వడం జరిగింది అలాగే దశ దిన కర్మ నాడు 50 కేజీ ల బియ్యం మరియు కిరాణా సామాను కూరగాయలకు మెచరాజపల్లి పెద్దతండ సర్పంచ్ సహకరిస్తారని తెలియజేసారు. ఈ సందర్భంగా దాతలకు పట్టణ సంఘం తరపున కృతజ్ఞతలు, తెలియజేసారు ఈ కార్యక్రమం లో పట్టణ సంఘం కార్యదర్శి కురిమిళ్ళ రాజు, ఉపాధ్యక్షుడు కల్వచర్ల సుధాకర్, మండల అధ్యక్షులు కలవచర్ల రమణాచారి, కలవచ్చర్ల వాసు, కార్యవర్గ సభ్యులు గటోజు నరసింహ చారి, ఆలుగోజు నారాయణ రాగి సతీష్ దంచనాదుల సతీష్, మరేదుకొండ రామకృష్ణ, రామదుగు శశిధర్, తదితరులు పాల్గొన్నారు.



# లెనిన్ నగర్ అభివృద్ధి కమిటీ ఎన్నిక

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :**

గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ లో గల లెనిన్ నగర్ కాలని నూతన అభివృద్ధి కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది. కాలనీ వాసులందరూ తమ ప్రాంత అభివృద్ధి కొరకు సమాలోచనలు జరిపి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలియజేశారు. కాలని అధ్యక్షులుగా చింతపట్ల కమలాకర్, కార్యదర్శిగా గుంటి కుమార్, కోశాధికారిగా గొడుగు సంతోష్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కమలాకర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు మరియు స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ సహకారంతో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని లెనిన్ నగర్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో కాలనీ అధ్యక్షునిగా ఎన్నిక కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మాలోతు సాగర్ మరియు లెనిన్ నగర్ కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# 10 ఎకరాల లోపు సాగు రైతులకు రైతు భరోసా తక్షణమే వర్తింప చేయాలి

**-భూ సమస్యల పరిష్కారానికి డిజిటల్ సర్వే చేపట్టాలి**

**-రైతాంగ సమస్యలను పరిష్కరించాలని అక్టోబర్ 15న మండల కేంద్రాల్లో ఆందోళనలు**

**-ఏఐకెఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశ నిర్ణయం**

**నర్సంపేట/ప్రజాజ్యోతి :**

అఖిలభారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వసుకుల మట్టయ్య అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ. రైతుల పెట్టుబడి సహాయం కోసం తక్షణమే 10 ఎకరాల లోపు సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అమలు చేసి ఎకౌంట్లో డబ్బులు జమ చేయాలని, రైతులు పండించే అన్ని రకాల వరి ధాన్యాలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ వర్తింపచేయాలని, రైతుల రెండు లక్షల రుణాలను బేషరతుగా మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కోటి 30 లక్షల ఎకరాల సాగు అవుతున్న అధిక వర్షాలు ప్రభుత్వ విధానాలతో రైతుల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని ఒకవైపు ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోయి మరోవైపు అధిక వర్షాలతో పంటలు కోల్పోయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ప్రధాన పంటలైన పత్తి మొక్కజొన్న తీవ్రంగా దెబ్బతిన్నాయని కేవలం వారి పంట మాత్రమే కొంత ఆశాజనకంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు ప్రభుత్వం రైతులకు అనేక ఆశాజనకమైన హామీలు ఇచ్చి ఆచరణలో మొండి చేయి చూయిస్తున్నదని వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులను ఆదుకునేందుకు ఎకరాకు పదివేలు ఇస్తామని చెప్పి నేటికీ క్షేత్రస్థాయిలో పంటల సర్వే చేపట్టకుండా ఎలా ఆదుకుంటారని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని అంటూనే ఆచరణలో కుంటి సాకులతో అమలు చేయడం లేదని 72 లక్షల మంది రైతులలో బ్యాంకర్స్ ఇప్పటివరకు కేవలం 12 లక్షల మందికి మాత్రమే పంట రుణాలు ఇచ్చారని అలాగే రైతులు అనేక దశాబ్దాలుగా భూములు సాగు చేసుకుంటూ వారసత్వంగా వస్తున్న భూములను సైతం రికార్డులోంచి తొలగించి అనేక ఇబ్బందులకు గత ప్రభుత్వం గురిచేసిందని సరిచేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ సరి చేయకపోవడం విడ్డురంగా ఉందన్నారు. అలాగే రైతులు పండించిన వరి ధాన్యానికి ఎకరాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి ప్రస్తుతం సన్న రకం వరి ధాన్యానికే ఇస్తామని అనడం సరైంది కాదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవాలని ఎన్నికల హామీలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతాంగ పోరాటాలను ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు ఈ క్రమంలో అక్టోబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టనున్నట్లు రైతులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య మహమ్మద్ ఇస్మాయిల్ వక్కల కిషన్ సింగతి మల్లికార్జున్ నాగెల్లి కొమరయ్య కర్ర రవీందర్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి మారయ్య అంజయ్య పెంటయ్య ఓడ్డే నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుని తండ్రి దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**వర్ధన్నపేట సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

వరంగల్ జిల్లా. వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి తండ్రి అబ్బిడి లక్ష్మారెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా యూత్ నాయకులు కేఆర్ దిలీప్ రాజ్. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు రాష్ట్ర, జిల్లా, వర్ధన్నపేట మండల, పట్టణ, గ్రామ, స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత నీటితో రోగాల పాలుతున్న మండల ప్రజలులు



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి.**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఉన్న సత్యనారాయణ హైచరిస్ (కోళ్ల ఫామ్) ముందు గ్రామస్తుల బుధవారం ఆందోళన నిర్వహించారు. దీంతో హైచ్చరిస్ ముందు ఉద్రిక్తత..గ్రామస్థులకు మరియు అందులో పనిచేసే కార్మికులకు మాధ్య ఘర్షణ వాతావరణంనెలకొంది. విషపూరితమైన వాక్సిన్ ను కొళ్ళ కు ఉపయోగించి చనిపోయిన తరువాత వాటిని మండల ప్రజలు త్రాగునీటికోసంఉపయోగించేమంచినీటిచెరువులోకివదులుతున్నట్లుఎారుతెలిపారు. విషపూరితమైన నీటిని తాగి అనారోగ్యం. పాలవుతున్న రాయపర్తి మండల కేంద్రం ప్రజలు. మండల ప్రజలు బుధవారం స్థానిక తహాశీల్దార్ని కలిసి వినతి పత్రం అందించారు. వెంటనే తమకు న్యాయం చేయాలని కోరా రు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు

**- బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**- 28వ డివిజన్ లో క్షేత్రస్థాయి పరిశీలనలు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు జరుపుతామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. బుధవారం బల్దియా పరిధిలోని 28వ డివిజన్ హంటర్ రోడ్డు ప్రాంతం 100 ఫీట్ రోడ్ వద్ద నిర్మించిన సిసి రోడ్డుతో పాటు సాయి నగర్ ప్రాంతంలో నిర్మించిన డ్రైనేజీని కమిషనర్ కొలతలు వేసి పరిశీలించి నిర్మిత ప్రమాణాలు పాటించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డిఈ లు రాజ్ కుమార్, రంగారావు, కృష్ణ మూర్తి, ఏఈ లు సతీష్, హరికుమార్, మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## దీనదయాళ్ ఉపాధ్యాయ గొప్ప స్ఫూర్తిప్రదాత



**తొర్రూరు , సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి ):**

బీజేపీ పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీనధయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బుధవారం బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు 'మెగా మెంబర్ షిప్ డ్రైవ్ ' నిర్వహించడం జరిగింది.బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు అని , ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూల వాతావరణం ఉందని,విశేష స్పందన లభిస్తోంది అని తెలిపారు.బీజేపి జనసంఘ్ వ్యవస్థాపకుడు స్వర్గీయ పండిట్ దీనధయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు ప్రతీ బూత్ లో విస్తృతంగా పర్యటించి ప్రతీ బూత్ లో వంద మందిని సభ్యులుగా చేర్పించాలని జాతీయ పార్టీ నిర్ణయించింది అని తెలిపారు.పాలకుర్తి నియోజక వర్గంలో బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా సభ్యత్వ నమోదు లో పాల్గొని జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయించేందుకు కంకణబద్ధులై కష్టపడి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ధీనధయాళ్ ఉపాధ్యాయ గారు జీవించినంత కాలం పార్టీ కోసం క్రృషి చేశారని,ఏకాత్మతా మానవతా వాదాన్ని పార్టీ సిద్దాంతం గా అందించి బీజేపీ పార్టీ నేటి పటిష్ట స్థితికి ఆనాడే గట్టి పునాది వేసిన మహానీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్,కాగు నవీన్,రాయపురం రాజకుమార్ , గట్టు రాంబాబు,చెన్నోజు విజయ్ కుమార్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ,నూకల నవీన్, విష్ణు వర్ధన్ చారి, నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్, భాస్కరా చారి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## యువతపైనే దేశ భవిష్యత్తు

**-ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్**

**తొర్రూరు, సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి ):**

యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశమని, ఈ అభివృద్ధికి ప్రధాన కారణం యువశక్తని అన్నారు. దేశ జనాభాలో 45 శాతం మంది యువజనులే ఉన్నారని, ప్రపంచంలో ఏ దేశానికి కూడా ఇంత యువశక్తి లేదని, మన దేశ గతిని, భవిష్యత్తును అనుసంధానం చేయగల శక్తి యువతదే అని ఆయన అన్నారు. ప్రతిఒక్కరూ సమాజంలో జరిగే సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, హక్కులు, చట్టాలపట్ల యువత సరైన అవగాహన అలవర్చుకోవాలని, వీటిపై సరైన పట్టు సాధించినప్పుడే సమాజానికి మరింత సేవ చేయడానికి వీలుంటుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సన్మార్గంలో నడుస్తూ దేశ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని వాలంటీర్లకు సూచించారు. తర్వాత స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సమత డిగ్రీ కళాశాల డైరెక్టర్ రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ వెంకన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్. రామకృష్ణ, అధ్యాపకులు తండా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా సిగలో మరో మణిహారం

**- నైబర్‌హుడ్ ఛాలెంజ్ పోటీలో బల్దియాకు ఎక్సలెన్స్ సర్టిఫికేట్**

**- బెంగళూరు, ఇండోర్, జబల్ పూర్, కొచ్చి లతో పాటు జిడబ్ల్యూఎంసీ కు దక్కిన స్థానం**

**- ఎక్సలెన్స్ సర్టిఫికేట్ దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మేయర్**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**



బల్దియా సిగలో మరో మణిహారం చేరింది. కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి గృహ మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్ యుఏ )ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో స్మార్ట్ సిటీ నగరాలకు సంబందించి జరిగిన సమావేశంలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ (ఎన్ ఎన్ సి)పోటీల్లో ఇతర నగరాలతో పోటీపడి ఉత్తమ ప్రదర్శన కనబర్చిన తొలి(టాప్)-5 నగరాలకు కేంద్ర మంత్రిత్వ శాఖ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ అందజేసినట్లు బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఎన్ ఎన్ సి పోటీల్లో బెంగళూరు, ఇండోర్, జబల్పూర్, కొచ్చి నగరాలతో వరంగల్ మహా నగరం టాప్ -5 లో చోటు దక్కడం పట్ల నగర మేయర్ గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేసి సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ రావడానికి కృషి చేసిన జిడబ్ల్యూఎంసీ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ మన నగరానికి రావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం గతంలో 100 స్మార్ట్ సిటీ నగరాలను ఎంపిక చేయడం జరిగిందని తిరిగి అందులో నుండి ఫేజ్ -1 లో భాగంగా నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ పేరుతో నిధులు అందజేసి నిర్ణీత సమయంలో పార్కులను ఏర్పాటు చేయడానికి పోటీలు నిర్వహించిన నేపద్యంలో నగర వ్యాప్తంగా ఎం హెచ్ నగర్ లో చిట్టి పార్క్ 56 గంటల రికార్డ్ స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీనితో పాటు క్రిస్టియన్ కాలనీలో నైనర్వుడ్ పార్క్, కరిమాబాద్ లో గుండు బావి, శ్రీనగర్ కాలనీలో సేన్సోరి పార్క్, ఎల్ పి స్కూల్ లో సైన్స్ పార్క్, అంబెడ్కర్ కూడలి వద్ద బుద్ధ ప్లాజా లను నిర్దేశిత సమయంలో ఏర్పాటు చేసి డాక్యుమెంటేషన్ ను ఎంపిక కమిటీకి పంపించడం జరిగిందని తెలిపారు. వాటిని పరిశీలించిన కమిటీ దేశవ్యాప్తంగా 5 నగరాల్లో బల్దియాకు ఎక్సలెన్స్ సర్టిఫికేట్(అవార్డు) ఎంపిక చేసిందని ఫేజ్ -2 లో భాగంగా నగరం లో మరి కొన్ని పార్కులను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేసే అవకాశం ఉన్నట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ మిషన్ డైరెక్టర్ రాహుల్ కపూర్ చేతుల మీదుగా ఎక్సలెన్స్ సర్టిఫికేట్(అవార్డు) స్వీకరించినట్లు ఎస్ ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టి పి టి ఎఫ్ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :**



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) కొడకండ్ల మండల శాఖ కమిటీని బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బందారపు లక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. ఎన్. రాజు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా పసునూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఉత్తెపు వెంకన్న, ఉపాధ్యక్షులు చింతకుంట్ల రామనాథ్, దోర్నం ప్రభాకర్, కే. రాజ్యలక్ష్మి, కార్యదర్శులుగా బుక్క ప్రవీణ్ కుమార్, ఏ. శ్వేత, ఏ పురుషోత్తం లతో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బందారపు లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని, నూతన పిఆర్సి అమలు చేయాలని అన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయుల అందరిని రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అశాస్త్రీయమైన రేషనలైజేషన్ జీవో 25 నిబంధనలను మార్చి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దోర్నం ప్రభాకర్ టి ఆర్ టి యు టి ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి టి పి టి ఎఫ్ సిద్ధాంతాలకు ఆకర్షితుడై టి పి టి ఎఫ్ లో చేరడం అభినందనీయమని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్. ఉప్పలయ్య, జె. ప్రభాకర్, సిహెచ్. రామనాధ్, ఎం. వెంకటయ్య, పురుషోత్తం, ప్రవీణ్ కుమార్ లతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాల నివారణకు కఠిన చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు కఠినమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిసిపి రవీందర్ లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దులోని ఫారెస్ట్ భూముల్లో గంజాయి సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు మరియు ఎక్సైజ్, ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. మారుమూల ప్రాంతాలలో ఉన్న ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థుల ప్రవర్తన తీరులో అనుమానాస్పదంగా ఉన్నట్లు గాని, అనుమానాస్పద ఏరియాలలో వ్యక్తుల సంచరిస్తునట్లు గమనించినట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 8712661111 కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని అన్నారు. విద్యాసంస్థలలో ఉపాధ్యాయులు మత్తు పదార్థాలకు అలవాటు పడితే కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించాలని, విద్యార్థులు సన్మార్గంలో నడిపించేలా చూడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాలను విక్రయించే అనుమానస్పద ప్రాంతాలలో, రైల్వే స్టేషన్, బస్టాండ్ లలో పటిష్ఠ నిఘా ఉంచి తరచూ పెట్రోలింగ్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మట్వాడ ఇన్స్పెక్టర్ టి గోపి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ సూపరిండెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్

**తొర్రూరు, సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి ):**



జమిలి ఎన్నికల విధానం దేశ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. బుధవారం గుర్తురు గ్రామంలో ఉమ్మ గాని యాకయ్య ,మార్క సుధాకర్ ల అధ్యక్షతన గ్రామ శాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ, జెమిలి ఎన్నికలు రాజ్యాంగానికి విరుద్ధమని, ప్రజాస్వామ్యనీకి గొడ్డలి పెట్టు లాంటివని విమర్శించారు. ఈ విధానం ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో మోడి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత దేశం లాంటి అతి పెద్ద ప్రజాసామిక దేశంలో ఇది సాధ్యం కాదని అన్నారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు ఇప్పటివరకు జరగలేదని త్వరగా జనాభా, లెక్కలు కుల గనన, పూర్తి చేయాలన్నారు వారు ఈ సందర్భంగా అన్నారు. డిల్లి సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతు పోరాటంలో రైతులకిచ్చిన హామీలను మోడి ప్రభుత్వం నేటికి అమలు చేయలేదని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలిన కేంద్ర ప్రభుత్వం, జెమిని ఎన్నికల చుట్టూ చర్చ జరిగేలా, ప్రజలందరి దృష్టిని అటువైపు మల్లెల చేస్తుంది తప్ప ప్రజలకు దేశానికి జెమిలి ఎన్నికల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని వారు ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో ఒక్క మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగిలిన ఏ పథకం అమలు జరగడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ అడుగు జాడల్లోనే నడుస్తున్నదని విమర్శించారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి యాకూబ్, గుర్తురు గ్రామ కార్యదర్శి గుద్దేటి సాయిమల్లు, కొమ్మనబోయిన యాకయ్యా, పెరుమాండ్ల మధుబాబు, కుమారస్వామి, శంకరాచారి, గుర్రం సారయ్య, రంగారావు, రవి ,యాకయ్య, రామకృష్ణ ,సత్యం, సోమన్న, రాయపురం యాకయ్య, వెంకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేత



**కేసముద్రం, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**

కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కాడబోయిన విజయ్ రైల్వే ఉద్యోగిగా పని చేస్తూ ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా విజయ్ కుటుంబానికి బుధవారం గ్రామానికి చెందిన విజయ్ మిత్రులు, ప్రభుత్వ ఉద్యోగులు రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని విజయ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. విజయ్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘం అధ్యక్షులు సార లాలు, వెంకన్న, బాలాజీ నాయక్, చిర్ర శ్రీధర్, చెలగోల అనిల్, నిమ్మనగోటి అనిల్, కుమారస్వామి, కాడబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులు హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**తొర్రూరు, సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి ):**




ఎన్నో పోరాటాలతో సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్స్ పేరుతో రద్దుకు కుట్ర చేస్తున్నారని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ ఎఫ్ టి యు )మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. రాష్ట్రంలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన పిలుపు లో భాగంగా బుధవారం తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ ప్రతులను దద్దం చేశారు. 2021 సెప్టెంబర్ 22 న భారత పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించటం దేశ చరిత్రలో చీకటిరోజని రవి అన్నారు. ఇప్పటికే దేశంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కొట్లాదిమంది కార్మికులకు కనీస స్థాయిలో హక్కుల అమలు కావటం లేని పరిస్థితి ఉందని అన్నారు. నూతన లేబర్ కోడ్ల అమలుతో కార్మిక సంక్షేమం, ఉపాధి భద్రత గాలిలో దీపంలా మారుతాయి అని,పని గంటల పెంపు సెలవు రద్దులతో శ్రమ దోపిడికి గురై ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకొని కార్మిక ప్రయోజనాలను కాపాడే విధంగా చట్టాల రూపకల్పన చేయకపోతే కార్మిక వర్గం రైతాంగం ప్రజానికం పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టక తప్పదన్నారు.కార్పొరేట్ భహుళ జాతి కంపెనీల ప్రయోజనాల కోసం భారత కార్మిక వర్గాన్ని బలి పశువులుగా మారిస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు మంగళపల్లి ప్రసాద్, అర్వపల్లి, వెంకన్న రాములు ,నవీన్ ,మల్లేష్ వెంకన్న ,రామస్వామి, రాజు రమేష్ ,వెంకటమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారిగా యాదగిరి బాధ్యతల స్వీకరణ





**కేసముద్రం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

కేసముద్రం మండల నూతన విద్యాశాఖాధికారిగా బుధవారం పెనుగొండ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి పూర్తి అదనపు పదవీ బాధ్యతలుస్వీకరించారు. ఈ నేపథ్యంలోమండలవిద్యాశాఖాధికారికిమాజీమండలవిద్యాశాఖాధికారి కొత్త జగన్మోహన్ రెడ్డి స్వాగతం తెలిపి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, మండల విద్యా వనరుల కేంద్రం ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ శ్రీ షేక్ ఖాదర్, డెటా ఎంట్రీ ఆపరేటర్ వెన్ను బిక్షపతి, సిఆర్పిలు మహమ్మద్ సుల్తానా, నేరెళ్ల పద్మ, ఐ.ఇ.ఆర్.పి. ఉపేందర్, మెసెంజర్ బానోత్ బిక్షపతి, కేసముద్రం స్టేషన్ ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు బానోత్ దేవ్ సింగ్ , ఉపాధ్యాయులు వేలంగిని మేరీ, ప్రణీత, అనిత, దామెల్ల విజయ్ చందర్, జావెదుల్లా బేగ్, కె.భాస్కర్, ప్రమోద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం భీముడు, గుడిబోయిన గోపీక్రిష్ణ, వోమ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం

**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :**




ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ మాస కార్యక్రమాన్నికొడకండ్ల గ్రామపంచాయతీ వారిగా 01 వఅంగన్వాడికేంద్రంలో బుధవారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ ఎం, ఎం ఏ ఎం ఉన్న పిల్లలకు బరువు, ఎత్తులు పరీక్షించటం జరిగింది. డాక్టర్ వర్షిణి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు, ఇమ్యునైజేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ, ఎం పి ఓ ఇందిరా, పంచాయతీ కార్యదర్శి, సిహెచ్ఓ దయాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, హెల్త్ సూపర్వైజర్ రమేష్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు అవగాహనా సదస్సు



**టేకుమట్లసెప్టెంబర్ 25 ప్రజాజ్యోతిన్యూస్ :**

మండలకేంద్రంలోరైతువేదికలోబహుళభారతీయసంస్థపారిజాతఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ టీఎస్ఎం దిలీప్ ఆధ్వర్యంలో అధునాతనసాంకేతిక పరిశోధనతో రూపొందించిన ఇంప్లిసిట్ కీటకనాశిని పురుగుమందును రైతులచేతులమీదుగావిడుదలచేశారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుత ా ఇంప్లిసిట్ మిరప పంటలోపై ముడతకు,క్రింది ముడతకుగల కారణమైనతామర,పురుగు,నల్లి,రబ్బరు,పురుగు,లద్దెపురుగు,నివారణకుఇ ంప్లిసిట్నీ విడుదలచేస్తూ రైతులకుఅవగాహనా సదస్సుఏర్పాటు చేశారు. ఈకార్యక్రమం లో తెలంగాణరీజినల్ హెడ్ఆర్ రాజేందర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రసన్నకుమార్,శ్రావణ్ మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సొసైటీ సంఘం సర్పంచ్ గా ఏకగ్రీవం



**మరిపెడ,సెప్టెంబర్25 (ప్రజా జ్యోతి):**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో బుధవారం గౌడ సొసైటీ సంఘం కులస్తులు అందరూ కలిసి గౌడ సొసైటీ సంఘ సర్పంచి ఏకగ్రీవంగా రేఖ శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గౌడ సంఘ సొసైటీ అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున అందరికీ ఎల్లవేళలా సంఘం తరఫున అందుబాటులో ఉంటానని సొసైటీ సంఘంలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోతానని వారన్నారు. గౌడ సభ్యత్వం లేనివారు యువకులకు అర్హులైన ప్రతి ఒక్కరికి గౌడ సభ్యత్వం ఇప్పిస్తామన్నారు. గ్రామంలో గౌడ సంఘం సొసైటీలో ప్రతి సంవత్సరం దసరా ముందు గౌడ కులస్తులందరూ మిద్దెలు వేసి ప్రతి సంవత్సరం తాళ్లు పంచుకుంటారు అది సంఘం యొక్క ఆనవాయితీ అని అన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో పెద్ద గౌడ్ బోడపట్ల రవి , సారక్కల గౌడ్ రేఖ వెంకన్న, యూత్ అధ్యక్షులు బోడుపట్ల చిరంజీవి ఉపాధ్యక్షులు రేఖ నరేష్ ,బోడపట్ల అశోక్, రేఖ ప్రవీణ్ కుమార్ గ్రామ గౌడ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అండర్ పాసులు నిర్మించాలని రైల్వే అధికారులను కోరిన మహబూబాబాద్ ఎమ్మెల్యే

**-డా. భూక్య మురళి నాయక్**



**కేసముద్రం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

మహబూబాబాద్ నియోజకవర్గంలో మహబూబాబాద్ నుండి కేసముద్రం వెళ్ళు రైల్వే లైన్ మధ్యలో ఉన్నటువంటి గ్రామాలు అన్నారం , సార్వపురం గ్రామాల వద్ద రైల్వే అండర్ పాస్ లు లేకపోవడంతో రైతులు ప్రజలు పశువులు ట్రాక్ దాటాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,అలాగే అటువైపు నుంచి వెళుతున్నటువంటి గొర్ల కాపరికి అలాగే గొర్రెలు రైలు ప్రమాదంలో మరణించగా, గొర్ల కాపర్లు వాపోతున్నారు. రైతులు బిక్కుబిక్కుమంటూ రైలు ట్రాక్ను దాటడానికి భయప్రాంతులకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో ట్రాక్ దాటుతుండగా ప్రమాదాలు కూడా తరచూ సంభవిస్తూనే ఉన్నాయి కావున రైల్వే అధికారులు చొరవ తీసుకొని అండర్ పాసులు నిర్మించాలని సౌత్ సెంట్రల్ రైల్వే డి ఆర్ ఎం భారతిశ్ కుమార్ జైన్ నీ మర్యాద పూర్వకంగా కలిసి అక్కడ రైతులు పడుతున్న ఇబ్బందులు కష్టాలనుమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ వివరించారు.దీనికి సానుకూలంగా స్పందించించిన రైల్వే డిఆర్ఎం అధికారి భారతీష్ కుమార్ జైన్ ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు రమేష్, చందర్ రెడ్డి వున్నారు.

# బడి పిల్లలఅవసరాల గురించి అవగాహన

**టేకుమట్లసెప్టెంబర్25 ప్రజాజ్యోతిన్యూస్ :**

మండలకేంద్రంలో ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులకు మండలస్థాయి అవగాహనకార్యక్రమం ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని రిసోర్స్ పర్సనల్ లు స్వామి నరేష్ నిర్వహించగా మండలవిద్యాశాఖ అధికారి చిధిరాలసుధాకర్ హాజరై వారు మాట్లాడుతూప్రత్యేక అవసరాలు పిల్లల యొక్కవివరాలు నమోదుచేయుటకు గాను ప్రశస్తఆప్ గురించివిద్యార్థులగుర్తింపునమోదువంటివిషయాలపైప్రధానోపాధ్యాయుల ం, ఉపాధ్యాయులకు ఒకరోజు వరియాంటేషన్ శిక్షణ గురించి అవగాహన పరిచారు. అనంతరం నూతనంగామండల విద్యాశాఖఅధికారిగా బాధ్యతలు స్వీకరించిన చిదిరాలసుధాకర్ ను శాలువాతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు నెరుపటిఆనంద్,తోట మహేందర్,రాకేష్ రెడ్డి, ఉమాదేవి,రాధిక,





ప్రవీణ్,ఆసిఫ్,హాకిం,రామచంద్రు,తిరుపతి,మండలంలోనిఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 25 :**

మండలంలోఇటీవల మరణించినకుటుంబ సభ్యులనుబుధవారం భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి పరామర్శించి సానుభూతి తెలియపరిచారు. మండల కేంద్రానికి చెందిన సీఐ తుటిచర్ల స్వామి వారి తండ్రి కీర్తిశేషులు నరసయ్య, కొత్తపేట గ్రామ కీర్తిశేషులు మధుర కవి దినేష్ వారి కుటుంబ సభ్యులను విడుదల గ్రామానికి చెందిన కీర్తిశేషులు జాంసాని భద్రయ్య వారి కుటుంబ సభ్యులను, కోడూరి కి. శే.కోడూరి రాజసమయ్య వారి కుటుంబ సభ్యులను అందుకు తండా గ్రామానికి చెందిన కి.శే. భూక్య పూల్ సింగ్ నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియపరిచి భరోసాను కల్పించారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఏసిఎస్ చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ



రాంబాబు, యూత్ అధ్యక్షుడు నవీన్ ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్, బైరం భద్రయ్య పులి వెంకటేష్ రాజు నాయక్ దామెర రాజు పాండురంగ వీరస్వామి అల్లం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గురు వందన కార్యక్రమం

**చిట్యాల( ప్రజా జ్యోతి)సెప్టెంబర్ 25 :**

మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో వ్యాస పౌర్ణమి సందర్భంగా గురు వందన కార్యక్రమాన్ని సభ అధ్యక్షులుగా కానుగుల రఘుపతి ప్రధాన కార్యదర్శి గోపగాని భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కొడిపక రఘుపతి, తహసిల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో అయితే రామకృష్ణ, పులి సర్వోత్తమ్ రెడ్డి, ప్రధాన వక్త బుర్ర సదయ్య, తపస్ జిల్లా అధ్యక్షులు ములకల్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటరామిరెడ్డి లు ముఖ్యఅతులుగా పాల్గొన్నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమాజాన్ని మెరుగుపరచడంలో విద్యార్థులను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలకమైన పాత్ర ఉపాధ్యాయులైనని అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా మెమొరాడం పూలమాల



శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎం గిరి గాని కృష్ణ ఝాన్సీ మేడం మారబోయిన మహేందర్ శ్రీరామ్ రఘుపతి సాధు మమత సుధాకర్ కుడికాల శ్రీనివాస్ లక్ష్మీపతి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శి కారోబార్లకు సూచనలు

**చిట్యాల( ప్రజా జ్యోతి)సెప్టెంబర్ 25 :**

మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం డిపిఓ నారాయణ్ రావు,ఆధ్వర్యంలో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల పంచాయతీ కార్యదర్శి కారోబార్లకు గ్రామపంచాయతీలలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు, ఇంటి పన్ను వసూళ్లు, రానున్న సద్దుల బతుకమ్మ,దసరా పండుగకు సంబంధించి ఏర్పాట్లు తదితర అంశములపైన సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల పంచాయతీ అధికారి మొగుళ్లపల్లి ఏ రామకృష్ణ, టేకుమట్ల మండల పంచాయతీ అధికారి సురేష్,పంచాయితి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి







**-సంగెం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కాకా మాధవరావు**

**సంగెం,సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ కళాశాలలో మాత్రమే నాణ్యమైన విద్య అందించబడుతుందని సంగెం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ కాకా మాధవరావు అన్నారు.బుధవారం రోజున ప్రథమ సంవత్సర విద్యార్థులకు,ద్వితీయ సంవత్సర విద్యార్థులు వెల్కమ్ పార్టీ కళాశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ రాజ్ కుమార్,ఎంపీడీవో రవీందర్,ఎస్సై నరేష్,హాజరై మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి తన జీవితంలో ప్రభుత్వ పాఠశాలల్లోని వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉన్నతమైనటువంటి ప్రమాణాలతో విద్యను అందిపుచ్చుకోవాలని తమ ఉద్యోగమైన భవిష్యత్తును చేజేతులారా కోల్పోవద్దని అనేక రకాలైనటువంటి సమాజంలో ఉన్న రుగ్మతలకు గురి కావద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు..మహారాణ





**-రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన ప్రతిభ..**
**-కేసముద్రం అంటేనే సహాయ ఫౌండేషన్..**
**-ఎంతోమందికి ప్రాణ దాతలు గా నిలుస్తున్న సహాయ ఫౌండేషన్..**
**-రెడ్ క్రాస్ చైర్మన్ పీవి ప్రసాద్..**
**-రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి**
**-ప్రజల ప్రాణాలు కాపాడడంమే ఎజెండా.. తోనుపూనూరి సాయి కృష్ణ**
**-రక్తదానం చేయండి.. ప్రాణ దాతలుగా నిలవండి-అధ్యక్షులు చరణ్ గౌడ్**
**-గ్రాండ్ సక్సెస్ మెగా రక్తదాన శిబిరం...**

**కేసముద్రం, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**
అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది అని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్,రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని ఆర్యవైశ్య భవన్ లో సహాయ ఫౌండేషన్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షులు చరణ్ గౌడ్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ ప్రసాద్, రావుల రవిచందర్ రెడ్డి లు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది సెప్టెంబర్ 25న కేసముద్రం లో పండుగ జరుగుతుందన్నారు. నేటి సమాజం లో యువకులు ఇలాంటి రక్త దాన శిబిరం లు నిర్వహించి ఆదర్శం గా నిలుస్తున్నారని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని సూచించారు.కేసముద్రం అంటేనే ప్రాణదాత లు గా గుర్తుకు వస్తుందన్నారు. ప్రతి క్యాంపు లో 100యూనిట్లకు తక్కువ గా కాకుండా రక్తం ఇవ్వడం అభినందనీయమన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణభయం నుంచి కాపాడవచ్చునీ, అవసరమైన రోగులకు, గర్భిణీలకు, సర్జరీ చేయించుకుంటున్న వారికి ఇది మేలును చేస్తుందన్నారు.రక్తదానం ద్వారా రక్తపోటు తగ్గుతుందనీ , గుండె జబ్బుల నుంచి రక్షణ పొందే అవకాశాలు ఉంటాయనీ . అధిక ఇనుము స్థాయిలు గుండెకు హానికరం అవుతాయనీ , వీటిని తగ్గించడంలో రక్తదానం సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అల్లం రమ,సహాయ ఫౌండేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు తోనుపూనూరి సాయి కృష్ణ,గొర్రె వెంకన్న, కోదండ పాణ,ఇమ్రాన్ గుగులోత్ వీరు నాయక్ తరాల భరత్, ఖ్యాతి, యస్వంత్, ప్రతిభ, లలిత, బాలు,సతీష్, చంటి, ప్రశాంత్, కిరణ్, సుధాకర్, సురేష్,పిప్పి భరత్, విష్ణు, వెంకన్న, రాజేష్, యాకయ్య, దూషంత్, సంజుయ్, కృష్ణ ప్రసాద్, రమేష్ బాబు,పాల్గొన్నారు.

# ఈనెల 28 న మెగా లోక్ అదాలత్




**చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 25 :**
ఈనెల 28న మెగా లోక్ అదాలత్ స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జరుగుతుందని పారా లీగల్ వాలంటీర్ ఆరెపల్లి తిరుపతి తెలిపారు. క్రిమినల్, ఎక్సైజ్, యాక్సిడెంట్, భార్య భర్తల తదితర కేసులను లోక్ అదాల ద్వారా శాశ్వత పరిష్కారం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొన్నారు.

# 48వ వార్షికోత్సవ మహాసభలను విజయవంతం చేయాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 25 :**
హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో ఈనెల 29న వరంగల్ ఉమ్మడి జిల్లాల అంబేద్కర్ 48వ వార్షికోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగమ రవీంద్ర అధ్యక్షతన 48వ వార్షికోత్సవ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ జిల్లా మండల నాయకులు పుల్ల ప్రతాప్ గురుకుల కిరణ్ తిరుపతి దాసర నరేష్ పాముకుంట చంద్ర నేరెళ్ల సమయ కలికోట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో గ్రోత్ మేళా పోషణ పై అవగాహన



**టేకుమట్లసెప్టెంబర్ 25 ప్రజాజ్యోతిన్యూస్ :**
మండలంలోనిరాఘవరెడ్డిపేట,ఆరేపల్లిగ్రామాలలోగ్రోత్మేళాపోషణ్వ రాసఉత్సవాలుఅంగన్వాడీటీచర్స్వనమాల,నిర్మల,రమ్య ఆధ్వర్యంలో నిర్వహించగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన హాజరై మాట్లాడుతూ గర్భిణి బాలంతలు,కిశోర బాలికలు,పోషణ లోపంలేకుండా రక్తహీనతలేకుండాసమతులఆహారాలుతీసుకోవాలని పలు సూచనలు చేశారు.ఈకార్యక్రమంలోమెడికల్ఆఫీసర్,ఆయాలురాజేశ్వరి,రజిత,వినోద ఆశా లు రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ కొమురయ్యకి పిఆర్టియు శాఖ శుభాకాంక్షలు.



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి ) :**

మండల విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన కొమురయ్య కి శుభాకాంక్షలు తెలిపిన పి ఆర్ టి యు స్టేషన్ ఘన్పూర్ మండల శాఖ. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో పి ఆర్ టి యూ మండల శాఖ బుధవారం మండల విద్యాశాఖ అధికారిగా అదనపు పూర్తి బాధ్యతలు స్వీకరించిన చాగల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమురయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియ జేశారు . ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు గి రెడ్డి ప్రమోద్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వంగ రఘు, ఘన్పూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విసరగండ్ల సంపత్, పి ఆర్ టి యూ సంఘ బాధ్యులు సదా మోహన్, శ్రీధర్, అశోక్, చంద్రశేఖర్ రెడ్డి, చిల్పూర్ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఇతర సంఘ బాధ్యులు ఎంఆర్సి సిబ్బంది గిరి, సునీత,లెవెన్ జ్యోతి, ప్రవీణ్, రామ తులసి, శ్రీలత, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :**

కొడకండ్ల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై చింత రాజును పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ నాయకుడు భాస్కర్ నాయక్, మైదం చెరువు తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రవి, సీనియర్ నాయకులు హరిచందర్, ఉపేందర్, బిక్షపతి, మొండ్రాయి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సత్వర సేవలు అందించడంలో రాష్ట్ర వ్యాప్తంగా మహబూబాబాద్ రూరల్ పోలీసులు స్టేషన్ కు తొమ్మిదవ స్థానం





**-తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి చేతులమిదిగా అవార్డు అందుకున్న మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ దీపిక**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి) :**

ఏదైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చిన బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను విని చట్టపరిధిలో పరిష్కారించడం, వారికి పోలీస్ ఎల్లప్పుడూ ఉంటుందని నమ్మకం కలిగేలా చేయడం వలన ప్రజల ఆన్లైన్ ఫీడ్ బ్యాక్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించడం లో 10 పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ తొమ్మిదవ స్థానం స్థానం పొందడం జరిగింది.బుధవారం రోజు డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి చేతులమీదుగా రూరల్ ఎస్.ఐ దీపిక అవార్డు అందుకోవడం జరిగింది. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అభినందనలు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## సంగెం మండల విద్యాశాఖాధికారిగా గుగులోత్ రాము





**సంగెం,సెప్టెంబర్25(ప్రజాజ్యోతి):**

సంగెం మండల విద్యాశాఖ అధికారిగా గుగులోత్ రాము బుధవారం రోజున మండల విద్యా వనరుల కేంద్రంలో పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా విధులో చేరిన గుగులోత్ రాము మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రధానోపాధ్యాయులుగా తదుపరి మండల విద్యాశాఖ అధికారి గా రావడం అనేది ఆనందంగా ఉన్నదని అన్నారు.సకాలంలో ప్రతి పని పూర్తిచేయడం నా లక్ష్యంగా భావిస్తున్నానని తెలిపారు.ప్రతి పాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాలను నాణ్యతను పరిశీలించి ప్రభుత్వ కార్యక్రమాలు పాఠశాలలలో 100 శాతం అమలు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.పిల్లలకు సేవ చేయడం భగవంతుడు ఇచ్చిన గొప్ప వరంలా భావించి వచ్చిన ఈ సదావకాశాన్ని సద్వినియోగం పరుచుకుంటానని తెలిపారు.అనంతరంసిబ్బందిమొగిలి,సి.ఆర్.పి.లుదోనికెలశ్రీధర్,శంకర్, రాజు,సారయ్య,ఐఆర్పిలునరసింహస్వామి,మంజుల,పూలబొకేఇచ్చిశాలు వాతో సన్మానించారు.

## గ్రామ పరిరక్షణ కమిటీ ఏర్పాటు.

**-స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం. కలుషిత నీటి నుండి ప్రజలను రక్షించాలని వినతి.**



**రేపటి మండలం సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి :**

రాయపర్తి గ్రామ యువత మరియు పెద్దలు అంగడి ఆవరణలో బుధ వారం సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 30 మంది యువకులతో కలిపి రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదుపరి ఎస్సారెస్పీ డి.ఈ కిరణ్ కుమార్ ను కలిసి శ్రీ సత్యనారాయణ స్వామి పౌల్ట్రీ హచరీస్ నుండి చెరువులోకి వచ్చే కెమికల్ వాటర్ ను... కోడి ఎరువును డంప్ చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది.. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పౌల్ట్రీ హచరీస్ ను మూసివేయాలని నినాదాలు చేసి ఎమ్మార్వో కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ

- మంత్రి కొండా సురేఖ

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ ప్రాంత అస్తిత్వానికి ఆత్మగౌరవానికి చాకలి (చిట్యాల) ఐలమ్మ ప్రతీక అని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. గురువారం చిట్యాల ఐలమ్మ 129వ (సెప్టెంబర్ 26) జయంతి సందర్భంగా వీరనారి ఐలమ్మ పోరాట పటిమను, తెగువను మంత్రి సురేఖ స్మరించుకున్నారు. దొరల గడీల అరాచకాలకు, నిజాం నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ అని మంత్రి అన్నారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇంటినే కార్యాలయంగా మార్చి, పోరాటానికి జవసత్వాలను అందించిన ఐలమ్మ చరిత్ర సాయుధ పోరాటంలో ప్రత్యేక అధ్యాయమని మంత్రి తెలిపారు.ఒకవైపు ఆయుధం పట్టి పోరాటం చేస్తూనే, మరోవైపు అమ్మలా ఉద్యమకారులకు అన్నం పెట్టి తన దాతృత్వాన్ని చాటిన మహనీయురాలుగా ఐలమ్మకు తెలంగాణ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానముందని అన్నారు. తెలంగాణ సాయుధ తొలి పోరాట యోధురాలుగా చాకలి ఐలమ్మ ధీరచరిత్ర ఎన్నో ప్రజా పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఆమె చేసిన భూ పోరాటమే తర్వాత కాలంలో భూ సంస్కరణలకు దారి చూపిందని స్పష్టం చేశారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు గుర్తుండేలా కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడంతో పాటు, ఐలమ్మ సేవలకు గుర్తింపుగా ఆమె మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేసుకున్నారు. మహిళల సాధికారతకు, బడుగు బలహీన వర్గాల స్వావలంబనకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నదని మంత్రి అన్నారు.సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా తెలంగాణ ప్రగతి చక్రాలను పరుగు పెట్టించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుదిట్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# వయోవృద్ధులను ప్రేమగా ఆదరించాలి

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):**



వయోవృద్ధుల పట్ల ప్రేమానురాగాలు చూపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. అక్టోబర్ 1తేదీన నిర్వహించే ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో వయోవృద్ధుల దినోత్సవ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కుటుంబసభ్యులపై చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. ప్రపంచ వయోవృద్ధుల వారోత్సవాలను వారం రోజుల పాటు జిల్లాలో నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఆదివారం వయోవృద్ధులకు ఆటల పోటీలను ఉంటాయన్నారు. 26న సాంస్కృతిక కార్యక్రమాలు, 27న జిల్లా అధికారులకు సీనియర్ సిటీజన్ యాక్ట్ 2007 పైన అవగాహన, 28న జిల్లాలోని సర్పంచ్‌లకు వయో వృద్ధుల చట్టంపై అవగాహన, 29న 'అవ్వతాతమ్మల రోజు', ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సు, 30న అంగన్ వాడి కేంద్రాలలో మరియు పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహిస్తామన్నారు. కార్యక్రమ విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, సీడీపీఓ విద్య, మట్వాడ ఇన్స్పెక్టర్ టి గోపి, వయో వృద్ధుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వం.. దేశానికి అవసరం..

- బిజెపి పట్ల సామాన్యుల ఆదరణ అభినందనీయం
- జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):**



బీజేపీ ప్రభుత్వ ఉన్నత లక్ష్యాలు మరియు అభివృద్ధి పాలన చూసి అనేక మంది సామాన్యులు వ్యక్తిగతంగా వచ్చి సభ్యత్వాలు నమోదు చేసుకోవడం సంతోషంగా ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఫెయిల్యూర్ ప్రభుత్వ విధానాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రానికి బిజెపి పార్టీ అత్యవసరం అని, ఈ జాతీయ భావజాల యజ్ఞంలో మీవంతు పాత్ర పోషించండని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం శివ నగర్ 34 డివిజన్ 131, 170వ బూత్ లలో, ఎస్ ఆర్ ఆర్ తోట 32వ డివిజన్ 115 బూత్, రంగశాయిపేట 42వ డివిజన్ 206వ బూత్, 28 డివిజన్ విశ్వకర్మ వీధి 46వ బూత్ లో బుధవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్ళి బిజెపి కేంద్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ, దేశ అభివృద్ధి కోసం ప్రజలు మోదీ వైపు చూస్తున్నారని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, కార్యవర్గ సభ్యులు తాళ్ళపల్లి శ్రీనివాస్, కర్నే రవీందర్, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, వంచనగిరి రాజకుమార్, తాళ్లపల్లి అర్జున్ గౌడ్, రామని సుమన్, బీజేవైఎం తూర్పు కన్వీనర్ గొడిశాల కార్తీక్ గౌడ్, రజక సెల్ కన్వీనర్ కొత్తపల్లి రాజేష్, బిజెపి నాయకులు బక్కి రంజిత్ కుమార్, కార్తీక్ మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన జరిపిన ఆర్డీవో వెంకన్న



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా మండల కేంద్రంలోని మొగుల్ల చెరువు గుట్ట దగ్గర ఉన్న స్థలాన్ని స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ వెంకన్న, కొడకండ్ల తహసిల్దార్ కోల చంద్రమోహన్ తో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్ లు, రికార్డు లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సప్లై ఇద్దరు మహిళల అరెస్ట్



**హనుమకొండ జిల్లా కమలాపూర్, 25( ప్రజాజ్యోతి):**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఉప్పల్ గ్రామంలో బుధవారం ఉదయం 11 గంటల సమయంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఉప్పల్ బస్టాండ్ వద్ద ఇద్దరు మహిళలు 1.మంతోజు సరూప వయసు 50 సంవత్సరాలు గ్రామము నర్సంపేట, 2. ఎండి షమీ వయసు 45 సంవత్సరాలు గ్రామం ఉప్పల్ ,వీరు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద రెండు కేజీల నిషేధిత ఎండు గంజాయి తో దొరికారు. ఈ మహిళలు గతంలో కూడా గంజాయి సప్లై చేస్తూ పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లి రావటం జరిగిందని తెలిపారు .వీరు తక్కువ ధరలకు గంజాయిని కొనుగోలు చేసి వినియోగదారులకు ఎక్కువ ధరలకు అమ్ముతూ అధిక మొత్తం లాభాలు పొందుతున్నారన్న విషయం తేలింది. వీరి వద్ద లభించిన గంజాయి విలువ (రూ17900/- ) తో పాటు మూడు మొబైల్ ఫోన్స్ ని సీజ్ చేసి మహిళలని అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

# ద్విచక్ర వాహనాలు వేలం..

**-3,67,084 ప్రభుత్వానికి ఆదాయం..**

**పరకాల, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :**



పరకాల ఎక్సైజ్ స్టేషన్ లో బుధవారం నిర్వహించిన వేలం పాటలో 16 ద్విచక్ర వాహనాలు వేలం వేయడం జరిగింది. ఈ ద్విచక్ర వాహనాల విలువ ఎంవిఐ నిర్ణయించిన ప్రకారం 1,95,000 కాగా వేలం లో 3,67,084 ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎక్సైజ్ ఎస్సై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లల తల్లులు పౌష్టికాహారాన్ని అందించాలి.

- డాక్టర్ స్పందన.



ఆత్మకూర్, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :

జీరో వయసు నుంచి ఐదు సంవత్సరాల వయసు వరకు ఉన్న పిల్లలకు తల్లులు పౌష్టికాహారాన్ని అందించి వారి ఎదుగుదలకు పాటుపడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం గూడపాడు గ్రామంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపులో 35 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వయసుకు ఉండవలసిన బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించారు. 30 మంది పిల్లలకు మెడిసిన్ తో పాటు పౌష్టికారని అందించాలని చిన్నారుల తల్లులకు సూచించారు. ఐదుగురు హై రిస్క్ పిల్లలను ఎన్ ఆర్ సి కి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సింగ్, అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం శ్రీలత, ఉమాదేవి, అంగన్వాడి టీచర్లు సునీత ఉమాదేవి, రాజేశ్వరి చంద్రకళ, ఆశ సంధ్య, విజయ పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందిని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్.



పరకాల, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :

పరకాల మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న గంట శ్రవంతి ఈనెల మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి వస్తున్న క్రమంలో మున్సిపల్ కార్యాలయం ముందు తన స్కూటీని మైనర్ పిల్లలు వాహనాన్ని అజాగ్రత్త నడిపి ఢీకొట్టడంతో నిండు గర్భిణీ అయిన శ్రవంతి భారీ ప్రమాదానికి గురై హాస్పిటల్ చేరింది. బుధవారం పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ హనుమకొండలోని ప్రైవేట్ హాస్పిటల్ లో ఉన్న గంట శ్రవంతిని పరామర్శించి ప్రమాదానికి కారణాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు.

# నేరాల నియంత్రణకే పోలీసుల తనిఖీలు

- ఏసిపి నందిరాం నాయక్

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):

నేరాలు, అసాంఘిక కార్యక్రమాల నియంత్రణకే పోలీసుల తనిఖీలు చేపడుతున్నట్లు వరంగల్ ఎసిపి నందిరాం నాయక్ తెలిపారు. సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ఆదేశాల మేరకు బుధవారం నగరంలోని ఇంతేహజర్ గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఏసీపీ నందిరాం పర్యవేక్షణలో వరంగల్ సబ్ డివిజన్ ఫోర్స్ సుమారు 50 మంది సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. వరంగల్ బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ మరియు లక్ష్మీపురం ఏరియాలో తనిఖీలు నిర్వహించారు. ఇట్టి సోదాలో పలు పాన్ షాప్ ల నుండి సుమారు రూ. 900 విలువగల గుట్కాలు స్వాధీనం చేసుకున్నారు. రమేష్ అనే వ్యక్తి కిరాణా షాప్ లో సుమారు రూ.10,000/- ల విలువ గల మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ



ఇట్టి కార్డన్ అండ్ సెర్చ్ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడానికి నిర్వహిస్తున్నామని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాలు పడితే వారిపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంతేహాజార్ గంజ్ ఇన్స్పెక్టర్ శివకుమార్, మట్వాడ ఇన్స్పెక్టర్ టి గోపి మరియు ఎస్సైలు, కానిస్టేబుళ్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ సిబ్బందిపై "మద్యం" ఆరోపణలు నిరాధారం

-సిబ్బంది మద్యం సేవించలేదు

-బస్సులో లభించని ఆధారాలు

తొర్రూరు, సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి ) :

వారంతా అంకితభావం గల ఆర్టీసీ ఉద్యోగులు. సంస్థ అభివృద్ధికై పరితపించే నిజాయితీపరులు. ఉద్యోగ పరంగా ఎన్ని సమస్యలు ఉన్నా సంస్థ అభ్యున్నతికి పాటుపడే నిస్వార్థ సేవకులు. అధికారులు మెచ్చిన నికార్సైన ఆర్టీసీ శ్రామికులు.సంస్థను దేవాలయంగా బస్సును బతుకునిచ్చేదిగా భావించే తొర్రూరు ఆర్టీసీ డిపో ఉద్యోగులపై మద్యం సేవించారని విష ప్రచారం చేశారు. బస్సులోనే మద్యం సేవించారని నిరాధార ఆరోపణలు చేశారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలనే సంస్థ సూత్రాన్ని ఒంట పట్టించుకున్న ఆర్టీసీ ఉద్యోగులు దాన్ని తూచా తప్పకుండా పాటించడం పరిపాటి. ఆ ప్రయాణికులే సంస్థ ఉద్యోగుల పట్ల నిరాధార ఆరోపణలు చేశారు. వివరాల్లోకి వెళ్తేఈ నెల 21న హైదరాబాదులోని ఇందిరా పార్కులో జరిగిన ఆర్టీసీ జే ఏ సీ ఆందోళనలో తొర్రూరు డిపోకు చెందిన పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం హైదరాబాదు నుంచి తొర్రూరు కు వచ్చే చివరి బస్సులో డిపోకు చెందిన ఉద్యోగులు బయలుదేరారు. ప్రయాణ అలసటలో ఒక కునుకు తీద్దామని చివరి సీట్లలో ఉద్యోగులు కూర్చున్నారు. చివరి సీట్లలో కూర్చోవడం ఏదో పాపం గా భావించిన ఓ ప్రయాణికుడు వారి దగ్గరికి వచ్చి ఉద్యోగులతో వాదనకు దిగాడు. మీరు తాగడం కోసమే చివరి సీట్లలో కూర్చున్నారని ఒకసారి, అసలు మీరు ఇప్పుడు తాగుతున్నారని మరోసారి నిరాధార ఆరోపణలు చేశాడు. అదంతా ఏమీ లేదని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ మర్యాదతో ప్రయాణికునికి వివరించారు. వారంతా ఆర్టీసీ జేఏసీ



ఆందోళనలో పాల్గొని వస్తున్నారని, వారు డ్యూటీలో లేరని చెప్పినా కూడా వినకుండా ఫోన్లో వీడియో తీసి సిబ్బందిని బెదిరింపులకు గురి చేశాడు.

ఆరోపణలపై విచారణ....

ప్రయాణికుడు చేసిన ఆరోపణలు, చిత్రీకరించిన వీడియోలను ఆర్టీసీ అధికారులు పరిశీలించారు. బస్సులో సిబ్బంది మద్యం సేవించారన్న ఆరోపణల నేపథ్యంలో బస్సు లోపల క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎలాంటి మద్యం ఆనవాళ్లు కనిపించలేదు. ఆర్టీసీ సిబ్బంది వ్యవహార శైలి పై సైతం ఆరా తీయగా ... వారంతా అంకితభావంతో పనిచేసే ఉద్యోగులేనని విచారణలో తేలింది. గత మూడు దశాబ్దాలుగా సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్న విషయాన్ని అధికారులు గుర్తించారు. వారిపై చేసిన ఆరోపణలను ఆర్టీసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఎక్కడా ఎలాంటి మచ్చలేని ఉద్యోగులను రోడ్డున పడేసేలా ఆరోపణలు చేయవద్దని సూచించారు. సంస్థ అభివృద్ధికి పాటుపడి పలుమార్లు అవార్డులు అందుకున్న ఉద్యోగులను కించపరిచేలా వీడియోలు తీసి వారి పరువును బజారుపాలు చేసే చర్యలు సరికాదని పేర్కొన్నారు.

# ఆరోగ్య రంగంలో ఫార్మసిస్ట్ పాత్ర కీలకం

-ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ సుగుణాకర్ రాజు

తొర్రూరు, సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి ) :

ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టు పాత్ర కీలకమని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసిస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ ఫార్మసిస్ట్ పారుపల్లి మహేశ్వర్ ను శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి,రోగులకు పండ్లు, బెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ నానాటికి పెరిగిపోతున్న వ్యాధులను దృష్టిలో ఉంచుకొని దానికి తగ్గట్లుగా మందులను తయారు చేయడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమన్నారు.ఔషధాల తయారీ,వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించడం, తగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఔషధాలను నిల్వ చేయడం, వ్యాధిగ్రస్తులకు మందుల వినియోగ విధానం పట్ల అవగాహన కల్పించడం, మందుల దుష్ఫలితాల పట్ల సూచనలు చేయడం వంటి



అనేక విషయాల్లో ఫార్మసిస్టుల పాత్ర ఎనలేనిదని తెలిపారు.వ్యాధిని గుర్తించి దానికి తగిన మందును సూచించేవాడు వైద్యుడు అయితే, ఔషధ ఎంపిక, మోతాదు, వినియోగ విధానం, సమస్తము అవగాహన కల్పించేది ఫార్మసిస్టు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ రమేష్,డాక్టర్ శంకర్,డాక్టర్ మీరాజ్,డాక్టర్ జ్వలిత,డాక్టర్ ప్రియాంక,డాక్టర్ మానస,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి 1.53 కోట్లు విడుదల చేసిన కూడా

**– పరిపాలన అనుమతుల పత్రాన్ని మంత్రి పొన్నంకు అందించిన కూడా చైర్మన్**

**– హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**



**హన్మకొండ, సెప్టెంబర్25(ప్రజా జ్యోతి):**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి 1.53 కోట్ల పరిపాలన అనుమతుల పత్రాన్ని సెక్రటేరియట్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అందించారు.ఎల్కతుర్తి జంక్షన్ వయ వరంగల్, సిద్దిపేట రహదారి కరీంనగర్ ని అనుసంధానం చేయడంలో ప్రధానమైనదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ దృష్టికి తీసుకురావడం అదే విధంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు ఎల్కాతుర్తి జంక్షన్ ని నాలుగులైన్ రహదారిగా మార్చడంకోసం పనులు ప్రారంభించడంతో మంత్రి పేర్కొన్న ఎల్కతుర్తి జంక్షన్ డెవలప్మెంట్, బ్యూటిఫికేషన్ కోసం హన్మకొండ జిల్లా కలెక్టర్, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ సదరు రహదారిని సెప్టెంబర్ 12 నాడు సందర్శించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ని పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశించారు.సదరు ప్రాథమిక అంచనాల ఆధారంగా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు సమర్పించిన 1.53 కోట్లు ఎల్కతుర్తి ట్రాఫిక్ జంక్షన్ అభివృద్ధి కోసం విడుదల చేశారు.

# దామెర మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు

**-పాల్గొన్న డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి.**

**దామెర, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :**
తెలంగాణలో బిజెపిని బలోపేతం చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా దామెర మండలం లాదెళ్ల గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, దేశ అంతర్గత భద్రత, విదేశాలతో సత్సంబంధాలు వంటి అంశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా కొనసాగిస్తున్నదని అన్నారు. దేశ ప్రజల సంక్షేమం, పేదరిక నిర్మూలన, దేశంలో అవినీతి నిరోధం వంటి కార్యక్రమాలను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జంగిలి నాగరాజ్ , మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన



కార్యదర్శి పిట్టల రమేష్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ మాందాటి శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు డెంగు నవీన్, పిడుగు అనిల్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్, వేల్పుల సుధాకర్, మాదాసి చిరంజీవి, రోహిత్, విశ్వంత్, శ్రీనివాస్, గొడిశాల సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులకు సంబంధించిన పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హన్మకొండ, సెప్టెంబర్25(ప్రజా జ్యోతి):**
తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ,సంక్షేమ చట్టం- 2007 ప్రకారం పెండింగ్ లో ఉన్న కేసులను ఆర్డీవోలు త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం నుండి అక్టోబర్ 1వరకు నిర్వహించే అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నేపథ్యంలో అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవానికి సంబంధించి వారం రోజుల కార్యక్రమాల కార్యాచరణ వివరాల గోడ ప్రతులను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ వారం రోజులపాటు నిర్వహించే అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధులకు సంబంధించిన పలు కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. తల్లిదండ్రులు, వయోవృద్ధులకు సంబంధించిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చట్టంపై అవగాహన కల్పించడానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలలో అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఒకరోజు హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలలో మొదటి రోజున సంబంధిత శాఖల అధికారులు, వయవృద్ధులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గురువారంన వృద్ధాశ్రమాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, శుక్రవారం వయోవృద్ధుల హక్కులపై అవగాహన కల్పించడానికి ర్యాలీ, శనివారం జిల్లా స్థాయిలో అవగాహన సదస్సు, సంక్షేమం, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తారన్నారు, ఆదివారం నాడు గ్రామపంచాయతీ కార్యదర్శులు వయోవృద్ధుల హక్కుల పైన వయోవృద్ధుల సంబంధించిన చట్టాలపై కరపత్రాల ద్వారా అంగన్వాడి టీచర్ల ద్వారా పంపిణీ చేస్తారనిచెప్పారు. సోమవారంన అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో గ్రాండ్ పేరెంట్స్ డే ను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం రోజున జిల్లాస్థాయిలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం వయోవృద్ధుల హక్కులను సంరక్షిస్తామని అందరి చేత కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, డీఈవో వాసంతి, పరకాల ఆర్డీవో నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

# పరకాలలో మండల స్థాయి క్రీడలు.

**-విద్యార్థుల మానసిక వికాసం కోసం ఆటల పోటీలు.**
**-ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు.**



**పరకాల, సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి :**
పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆట పాటలలో కూడా రాణించాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి రమాదేవి మాట్లాడుతూ పోటీలలో గెలవడం ముఖ్యం కాదని పాల్గొనడం ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక యస్.ఐ రమేష్ , నోడల్ ప్రధానోపాధ్యాయులు నామాని సాంబయ్య, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ మధు, సి.హెచ్ సురేందర్, గౌస్ పాషా,పీడీ రజిత, పీఈటీలు శ్యామ్, కరుణ, వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌర సేవలో ఆత్మకూరు, చిల్పూర్ పోలీస్ బెస్ట్.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 25, ప్రజా జ్యోతి:**
పౌర సేవలో ఉత్తమమైన సేవలు అందించినందుకు గాను ఆత్మకూరు, చిల్పూర్ పోలీసులు రాష్ట్ర పోలీస్ డిజిపి జితేందర్ చేతుల మీదుగా బెస్ట్ సిటిజన్ సర్వీస్ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు అందిస్తున్న సేవలతో పాటు విధి నిర్వహణలో చూపిస్తున్న ప్రతిభ ఆధారంగా ప్రతినెల రాష్ట్రంలో ఎంపిక చేసిన పోలీస్ స్టేషన్ కు ఉత్తమ సేవలు అందజేయడం జరుగుతుంది. గత జూలై ఆగస్టు మాసాలకు సంబంధించి ఉత్తమ పౌర సేవలు అందించినందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కు బెస్ట్ సిటిజన్ సర్వీస్ అవార్డుకు ఎంపిక చేస్తూ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ సంతోష్, చిల్పూర్ ఎస్. ఐ రాజేందర్ లకు జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా వరంగల్ ubhపోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆత్మకూరు, చిల్పూర్ పోలీసులను అభినందించారు.

# మండల స్థాయి క్రీడా ఎంపికలు ప్రారంభం



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి ) :-**

స్టేషన్ ఘనపూర్ మండల స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఎంపికలు బుధవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక శివునిపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కుసుమ రమేష్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. బుధవారం 14 సంవత్సరాలు 17 సంవత్సరాల బాలురకు కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడలలో ఎంపికలు జరిగాయి. ఈ క్రీడలకు ముఖ్య అతిథిగా ఆర్డివో వెంకన్న హాజరై మాట్లాడుతూ క్రీడలు అనేవి శారీరక దారుఢ్యానికే కాక మానసిక వికాసానికి కూడా దోహదపడతాయన్నారు. మండల స్థాయిలో మంచి క్రీడా ప్రతిభను కలిగిన విద్యార్థులను ఎంపిక చేయాలని తెలిపారు. ఎమ్మార్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలు అనేవి విద్యార్థులకు ఆరోగ్యంగా ఉండడానికి, ఉత్సాహంగా అన్ని కార్యక్రమాలలో పాల్గొనడానికి, అన్ని కార్యక్రమాలలో ముందుకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయశ్రీ , సీఐ గుజ్జేటి వేణు హాజరు అయ్యారు. ఈ మండల స్థాయిలో ఉన్నటువంటి ప్రభుత్వ మరియు ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన సుమారు 250 మంది బాలురు 14 సంవత్సరాలు మరియు 17 విభాగంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి కొమురయ్య, సంపత్ కుమార్, ప్రధానోపాధ్యాయులు బాలికల పాఠశాల, ఎండి దస్తగిరి లైన్స్ క్లబ్ శివునిపల్లి అధ్యక్షులు పాల్గొన్నారు. స్టేషన్ ఘనపూర్ మండల క్రీడా కన్వీనర్ కొండ రవి మాట్లాడుతూ ప్రభుత్వం మండల స్థాయిలో జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడలకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గిరెడ్డి ప్రమోద్ రెడ్డి,సుభాష్, సుధాకర్, చందర్,, రాజు, మహేందర్, మంజుల, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు, ఎం డి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శివుని పెల్లి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల సైకిల్ ర్యాలీ

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి**



పర్యావరణ పరిరక్షణకు మోడల్ స్కూల్ విద్యార్థులు సైకిల్ ర్యాలీ బుధవారం మండలంలోని ముల్కనూరులో గల మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణ కాపాడుకోవాలని యువర్ టూరిజం ఆధ్వర్యంలో మండలంలోని ముల్కనూర్ కూరగాయల మార్కెట్ వరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా కాపాడుకోవాలని ఈ విధంగా ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో ట్రాన్స్ఫార్మర్లు రిపేరు చేయాలి



**– టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**

**హన్మకొండ, సెప్టెంబర్25(ప్రజా జ్యోతి):**

నాణ్యత ప్రమాణాలతో ట్రాన్స్ఫార్మర్లు రిపేర్ చేయాలని టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని టీజీ ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో డిపార్ట్మెంట్ , ప్రైవేట్ ఎస్పీఎం షెడ్ల నిర్వాహకులు, అందులో పనిచేసే సిబ్బంది కి ట్రాన్స్ఫార్మర్ల రిపేర్ల పై స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమం తోషిబా కంపెనీ వారిచే నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో ట్రాన్స్ఫార్మర్ల రిపేర్లు చేయాలని అన్నారు. మరల ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, వైండింగ్ లో ఎమన్నా సమస్య ఉన్నదా , మాయిశ్చర్ లేకుండా ఉండాలని , ఆయిల్ ఫిల్టర్ లో ఎమన్నా డస్ట్ ఉందా , కోర్ లో చిప్పింగ్ లేకుండా ఇలా తదితర సమస్యలు రాకుండా చేయాలనీ అన్నారు.ప్రతి జిల్లాలో డిపార్ట్మెంట్ , ప్రైవేట్ ఎస్పీఎం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాకు మోడల్ ఎస్పీఎం షెడ్ ను కూడా నెలకొల్పుతామని అన్నారు . అన్ని డిపార్ట్మెంట్ ఎస్పీఎం షెడ్ లను ఆధునీకరిస్తామని చెప్పారు . మెరుగైన , నాణ్యమైన రిపేర్లు పెరగడానికి ప్రైవేట్ ఎస్పీఎం షెడ్ ల నిర్వహులకు వివిధ కంపెనీ లలో చేస్తున్న రిపేర్ల పై అధ్యయనానికి పంపిస్తామని అన్నారు . ఇలాంటి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన వారిలో ఉన్న సందేహాల నివృత్తి కి ఎంతగానో దోహపడుతుందని అలాగే నాణ్యత ప్రమాణాలతో కూడిన రిపేర్లు పెరుగుతాయని అన్నారు . ప్రతి జిల్లాల్లో ఈ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమలు నిర్వహిస్తున్నామని ఈ నెల 29 వరకు జరుగుతాయాని అన్నారు . నాణ్యమైన రిపేర్లతో రైతులకు, వినియోగదారులకు మేలు చేకూరుతుందని , సంస్థకు ఆర్థికంగ భారం తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డైరెక్టర్స్ టి . సదర్ లాల్ , టి.మధుసూదన్ , సి.జి.యంలు కె .ఎన్ .గుట్ట , జియం అన్నపూర్ణ , హన్మకొండ ఎస్ఈ కె . వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు .

# నిరుద్యోగులకు పట్టబద్రులకు న్యాయం చేయడానికి ఎన్నికల్లో పోటీ





**–ఆరు లక్షల సభ్యత నమోదుకు కృషి**

**–ఆల్ ఫోర్స్ అధినేత వి నరేందర్ రెడ్డి**

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి.**

నిరుద్యోగులకు, పట్టభద్రులకు న్యాయం చేయడానికి ఈసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయానికి విచ్చేసిన నరేందర్ రెడ్డికి దేవాలయ కార్య నిర్వహణ అధికారి పి కిషన్ రావు ,అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత భవిష్యత్తును అందించామని, ఇప్పుడు నిరుద్యోగులు, పట్టభద్రులకు మంచి భవిష్యత్తు అందించడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నానన్నారు. నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యల పట్ల శాసనమండలిలో ఇంతవరకు సమగ్రమైన చర్చ జరగడంలేదని, వారి సమస్యల పట్ల అవగాహన ఉన్న తను శాసనమండలిలో వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారు, ఇదివరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న వారు కూడా మళ్ళీ తమ కార్యాలయాలలో ఓటు హక్కు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈసారి మెదక్, కరీంనగర్, అదిలాబాద్ ,నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేషన్



ఎమ్మెల్సీ సందర్భంగా ఆరు లక్షల విద్యార్థుల సభ్యత్వ నమోదుకు కృషి చేస్తానన్నారు.కొత్తకొండలో లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనను నిరుద్యోగులు, పట్టబద్రులు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గుడి వంశీధర్ రెడ్డి, నీలం లింగయ్య, గుగులోత్ రాజు నాయక్ ,శ్రీధర్ రెడ్డి, పంజాల శ్రీనివాస్, సత్య గోపాల్, తదితరులు గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు.